Second Revision to 5th SALE NOTICE

KAMINENI STEEL & POWER INDIA PRIVATE LIMITED (In Liquidation)

Regd. office: KAMINENI" 4th Floor, King Koti, Hyderabad Telangana- 500001
Liquidator's Address: T-202, Technopolis, 1-10-74/ B, Above Ratnadeep Super Market, Chikoti Gardens, Begumpet, Hyderabad-500016.

Invitation for Bids for E-Auction of Sale of Assets of Kamineni Steel & Power India Private Limited ("In Liquidation") under Insolvency and Bankruptcy Board of India (Liquidation Process) Regulations, 2016 on "As is Where Is Basis", "As is What Is Basis", "Whatever There Is Basis" and "Without Recourse" Basis. The Sale will be conducted through the E-Auction platform https://nesl.co.in/auction-notices-underibc/ and brief particulars of sale are as follows:

No.	Description	Reserve Price Rs.	EMD Amount in	Bid incremental value in Rs.
1	Company as a whole (as a going concern)	330 Crores	25 Crores	10 Lakhs
(OR)				
2	Land & Buildings, Plant & Machinery situated on Land admeasuring 143.825 acres located at Survey Nos. 1 18, 119, 120, 176, 177, 178, 179, 115, 117, 121, 174, 175, 796, 46, 47, 48, 49 & 50 Yellareddigudem, Narketpalli Village, Nalgonda. Plant & Machinery of 350,000 MTPA Steel Billet Plant	326.67 Crores	22 Crores	5 Lakhs
3	Plant & Machinery - 350,000 MTPA Steel Billet Plant	224.07 Crores	5 Crores	5 Lakhs
4	Land Parcels - total 52.225 Acres of Non-Agricultural land located at Survey nos. 115, 117, 118, 119, 120, 121 of Yellaredigudem Village & 796 of Cheruvugattu Village. **These land parcels are land locked.**	35 Crores	3 Crores	5 Lakhs
5	Vehicles	22.25 Lakhs	5 Lakhs	2 Lakhs

E- Auction Date & Timings

Date of E- Auction : 10th December 2022

Item No.1	Item No. 2	Item No. 3 to 5
10am to 1 pm	2 pm to 3 pm	4 pm to 6 pm

KAMINENI STEEL AND POWER INDIA PRIVATE LTD.
COMPANY UNDER LIQUIDATION
Hyderabad

E-Auction details will be available at https://nesl.co.in/ auction-notices-under-ibc/ Phone no. Mr. Neel Doshi- 94040 00667. Email: neeld@nesl.co.in

1. Interested applicants may refer for detailed E-AUCTION PROCESS INFORMATION DOCUMENT relevant terms and conditions of online E-Auction, E- Auction Bid form, Eligibility Criteria, Declaration by bidders, process participation fee, asset details, etc., available at company's Website at https://www.kaminenisteelpower.com.

2. In the event of successful conclusion of e-auction for S. No. 1, E-auction scheduled to be conducted for S.No. 2 to 5 shall stand cancelled without any further notice. In the event of successful conclusion of e-auction for S.No. 2, e-auction for Sl.No. 3, 4 & 5 shall stand cancelled without any further notice. Also, In the event of successful conclusion of E-auction for S.No. 3, e-auction for Sl. No. 5 shall stand cancelled without any further notice.

3. Last date for submission of Bid Application etc., is **Wednesday, 23rd November, 2022** and EMD is **Tuesday, 6th December, 2022.**

4. KSPIL has a 350,000 MTPA Steel Billet Plant for the production of high-quality billets, in both round and square cross sections, for varied industrial segments. The Plant is strategically located at Narketpally, Nalgonda District, in the Southern part of India with access to Chennai, Krishnapatnam and Mumbai Ports by road and rail. The total area of land is 143.8 acres.

5. Subject to the provisions of IBC, 2016 and relevant Regulations thereunder, the Liquidator can change any terms and conditions at any time during the E-Auction. The Liquidator has the right to cancel E-Auction partly or completely at any time. This sale is as per the latest Insolvency and Bankruptcy Board of India (Liquidation Process) Regulations, 2016 as amended till date.

This sale is subject to outcome of the appeal filed with Hon'ble NCLAT Chennai Bench; Chennai vide comp App (AT) (CH) (INS) No. 187 / 2022 filed by previous successful bidder and IA No. 892/2022 filed at NCLT, Hyderabad Bench by Shri K. Shashidhar (suspended director and shareholder), IA No. 895/2022 filed at NCLT, Hyderabad Bench by United Steel Allied Industries Private Limited (Corporate Guarantor of the Corporate Debtor).

Date: 08.11.2022
Place: Hyderabad

KAMINENI STEEL AND POWER INDIA PRIVATE LTD.
COMPANY UNDER LIQUIDATION
Hyderabad

CS R. Ramakrishna Gupta
Liquidator
IBBI Reg No.: IBBVIPA-002/1P- N0001V2016-17/10029
Authorisation for Assignment valid upto 15th Nov, 2022
Email: rp.ramakrishnagupta@gmail.com

రాష్ట్రంలో పాక్షిక చంద్ర గ్రహణం

» **ఉదయమే ఆలయాల మూసివేత.. సాయంత్రం సంప్రోక్షణ**

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

తెలంగాణలో మంగళవారం పాక్షిక చంద్ర గ్రహణం ఏర్పడింది. సాయంత్రం 5.40 నుంచి 6.19 గంటల వరకు ఇది కొనసాగింది. రాత్రి 7.28 గంటల తర్వాత క్రమంగా గ్రహణం వీడింది. పలు రాష్ట్రాల్లో మధ్యాహ్నం 1.30 గంటల నుంచే చంద్ర గ్రహణం ప్రారంభమైంది. తెలుగు రాష్ట్రాల్లో సాయంత్రం 5.40 గంటలకు మొదలై దాదాపు 31 నిమిషాలపాటు కనిపించింది. వివిధ ప్రాంతాల్లో అర్ధ చంద్రాకారంలో, మరి కొన్ని చోట్ల 40 నుంచి 45 శాతం వరకు గ్రహణం దర్శనమిచ్చింది. చంద్ర గ్రహణం ప్రభావంతో చాలా ప్రాంతాలు మధ్యాహ్నం నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు బోసిపోయాయి. గ్రహణాన్ని వీక్షిస్తే అనర్థాలు తలెత్తుతాయనే భయంతో చాలామంది ఇంటికే పరిమితమయ్యారు. కాగా, అక్టోబరు 25నే సూర్యగ్రహణం ఏర్పడిందని.. 15 రోజుల వ్యవధిలో రెండు గ్రహణాలు రావడం అరుదైన విషయమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇక, కార్తీక మాసం సందర్భంగా భక్తులతో కిటకిటలాడుతున్న పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు ఒక్కసారిగా నిర్మానుష్యంగా మారిపోయాయి. చంద్ర గ్రహణం సందర్భంగా మంగళవారం యాదగిరిగుట్ట, భద్రాద్రి, బాసర, వేములవాడ, కొండగట్టు, వరంగల్ భద్రకాళి, వెయ్యిస్తంభాల గుడి సహా తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాలను ఉదయమే మూసివేశారు. రాత్రి 7 గంటలకు దేవస్థానాలను తెరిచి సంప్రోక్షణ చేశారు.

గ్రహణం అనంతరం యాదాద్రి ఆలయ సంప్రోక్షణ

భీమారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న షర్మిల

ఇసుక మాఫియాలో బాల్క సుమన్: షర్మిల

మంచిర్యాల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): "సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుల సముదాయం వల్ల ఒక్క ఎకరాకు కూడా నీరు పారలేదు. పైగా బ్యాక్ వాటర్‌తో యేటా 40 వేల ఎకరాలు నీట మునుగుతున్నాయి" అని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. ప్రజాప్రస్థానం పాదయాత్ర మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నెన్నెల, భీమారం మండలాల్లో కొనసాగింది. భీమారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. దళితుడైన చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ రాష్ట్రవ్యాప్తంగా దళిత బిడ్డలకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. దొరల పక్కన కూర్చునే సరికి సుమన్‌కు దొర పోకడలే అబ్బాయని, ఇసుక మాఫియాలో కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. ఒకప్పుడు రూ.100 కూడా లేవని చెప్పిన ఆయనకు వందల కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుణ్ని ముఖ్యమంత్రి చేయాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదని నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ లేని భూ కబ్జాలు, ఇసుక మాఫియా చెన్నూర్ నియోజకవర్గంలోనే ఉన్నాయని ఆరోపించారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల ఎలా ఉంది? చెన్నూర్ నియోజకవర్గం ఎలా ఉందో కేసీఆర్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో వైఎస్ఆర్ సంక్షేమ పాలన కోసమే పార్టీ పెట్టామని, వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ప్రతీ పథకాన్ని అద్భుతంగా అమలు చేసి చూపిస్తామని షర్మిల హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యేల కొనుగోలు కేసు.. రంగంలోకి
ప్రత్యేక దర్యాప్తు బృందాలు

పూర్తయిన ప్రాథమిక ఆధారాల విశ్లేషణ.. ఫోన్ డైరీ ఆధారంగా పలువురికి నోటీసులిచ్చే అవకాశం

హైదరాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో బేరసారాల కేసు దర్యాప్తులో సైబరాబాద్ పోలీసులు దూకుడు పెంచనున్నారు. మునుగోడు ఉపఎన్నిక ముగిసేంత వరకు ముందుకెళ్లవద్దన్న కోర్టు ఆదేశాల నేపథ్యంలో... పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అయితే ఈ కేసును మంగళవారం మరోసారి విచారించిన న్యాయస్థానం... పోలీసులు దర్యాప్తు కొనసాగించవచ్చని పేర్కొంది. దీంతో ఇప్పటివరకు కేసు దర్యాప్తునకు సంబంధించి అంతర్గతంగా పనులు చక్కబెట్టిన సైబరాబాద్ పోలీసులు.. ఇకపై ముందడుగు వేయనున్నారు. అరెస్ట్ సమయంలో నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్ల నుంచి పోలీసులు కీలక సమాచారం రాబట్టారు. వాట్సాప్ చాట్, ఎస్ఎంఎస్‌లతోపాటు కాల్ డేటా, ప్రాథమిక విచారణలో నిందితులు సతీష్ శర్మ, నందకుమార్, సింహయాజి ఇచ్చిన సమాచారం మేరకు పలువురికి నోటీసులు జారీ చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన కొంతమందికి నోటీసులు జారీ చేసి విచారించనున్నారు. పోలీసు విచారణను ఎదుర్కొనే వారిలో కొందరు రాజకీయ నాయకులతోపాటు వారి అనుచరులు ఉన్నట్లు సమాచారం. నిందితుల వద్ద పనిచేసేవారు, ఆయా సందర్భాల్లో వారు బస చేసిన హోటల్ సిబ్బందిని పోలీసులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు. అలాగే డీల్ జరిగిన రోజు సతీష్ శర్మను విమానాశ్రయం నుంచి తీసుకువచ్చి, ఆ తర్వాత ముగ్గుర్ని ఫాంహౌజ్‌కు తీసుకెళ్లిన కారు డ్రైవర్, ఫాం హౌజ్ సిబ్బంది స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీరియస్‌గా తీసుకోవడం, అలాగే ఇతర పార్టీలు పారదర్శకమైన దర్యాప్తునకు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో డీసీపీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు కేసు దర్యాప్తు జరపనున్నాయి. ఇదిలావుండగా... ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితోపాటు మిగతా ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, రేగా కాంతారావు, హర్షవర్ధన్ రెడ్డికి ప్రభుత్వం భద్రతను పెంచింది.

స్వామిజీలపై మరో కేసు నమోదు

కాగా... ఈ కేసులో నిందితులుగా ఉన్న రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మతోపాటు తిరుపతికి చెందిన సింహయాజిపై మరో కేసు నమోదైంది. వీరిద్దరూ వేర్వేరు పేర్లతో ఆధార్, పాన్‌కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు పొందారని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మునుగోడు పోలింగ్ అనంతరం సీఎం కేసీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రామచంద్ర భారతి వేర్వేరు పేర్లతో పొందిన ఆధార్, పాన్‌కార్డులను బహిర్గతం చేసిన సంగతి తెలిసిందే. కాగా... కేసులో ఏ-3గా ఉన్న సింహయాజీ చంచల్‌గూడ జైల్లో అవస్థలు పడుతున్నారు. సుమారు 160 కేజీలకుపైగా బరువు ఉన్న సింహయాజీ... జైల్లో ఎక్కువ సమయం కూర్చునే ఉంటున్నారు. ఊబకాయం కారణంగా కూర్చోలేక, లేచి నిలబడలేక ఆయన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జైలు అధికారులు ఆయనకు ఎలాంటి ప్రత్యేక సదుపాయాలు కల్పించలేదు. దీంతో జైలుకు వచ్చిన మొదట్లో ఒకట్రెండు రోజులు ముభావంగా ఉన్న సింహయాజీ... ఆ తర్వాత సాధారణ ఖైదీల మాదిరిగానే వ్యవహరిస్తున్నారు. మరోవైపు... ముగ్గురు నిందితులు ఒకే జైల్లో ఉన్నా, వారు ఎట్టి పరిస్థితుల్లోనూ కలుసుకోకుండా వీల్లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జైలు నిబంధనల మేరకు ములాఖత్ సదుపాయం కల్పిస్తున్నారు.

పోలీసుల కస్టడీ పిటిషన్‌పై నేడు విచారణ

» **వాదనలు విననున్న ఏసీబీ కోర్టు**

హైదరాబాద్ సిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో అరెస్టయి జైల్లో ఉన్న నిందితులను మరోసారి పోలీస్ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సైబరాబాద్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం ఏసీబీ కోర్టులో విచారణ జరగనుంది. మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌజ్‌లో ఎమ్మెల్యేల కొనుగోలు కోసం బేరసారాలు చేసిన ముగ్గురు నిందితులు రామచంద్ర భారతి, నందకుమార్, సింహయాజీలను సైబరాబాద్ పోలీసులు అక్టోబరు 29న సరూర్‌నగర్‌లోని ఏసీబీ న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఆదేశాల మేరకు ముగ్గురు నిందితులకు ఏసీబీ న్యాయమూర్తి 14 రోజులపాటు రిమాండ్ విధించారు. నిందితులను మరోసారి విచారించి ఈ కేసులో మరిన్ని వివరాలు రాబడతామని, వారిని వారం రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు. అయితే మునుగోడు ఎన్నికలు ముగిసేంత వరకు ఎలాంటి విచారణ చేపట్టరాదని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... కస్టడీ పిటిషన్‌పై విచారణ జరపలేమని న్యాయమూర్తి తోసిపుచ్చారు. కాగా... కేసు దర్యాప్తుపై విధించిన స్టేను మంగళవారం హైకోర్టు ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో కస్టడీ పిటిషన్‌పై బుధవారం వాదనలు జరుగుతాయని పోలీసులు వెల్లడించారు.

పోలీసులు దర్యాప్తు చేసుకోవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

అక్టోబర్ 27న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని, అయితే ఆ తర్వాత చాలా పరిణామాలు చోటుచేసుకున్నాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. మొత్తం వ్యవహారంలో తమ పార్టీ ప్రతిష్ఠ దిబ్బతీస్తున్నారని, తమ వాదన వినాలని పిటిషనర్ కోరుతున్నారని తెలిపింది. మరోవైపు ప్రభుత్వ న్యాయవాదులు ఈ వ్యవహారంతో బీజేపీకి సంబంధం లేదని అంటున్నారని పేర్కొంది. పిటిషనర్ అయిన బీజేపీ వాదన వినాల్సిన అవసరం లేదని చెప్తున్నారని వ్యాఖ్యానించింది. ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన తర్వాత... బీజేపీ దాఖలు చేసిన పిటిషన్‌పై లోతైన విచారణ జరగాల్సి ఉందని భావిస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. ఈ పిటిషన్‌కు విచారణ అర్హత ఉందా లేదా అనే అంశానికి మాత్రమే పరిమితం కాలేమని.. ఇందులో విస్తృతమైన అంశం ఇమిడి ఉందని వ్యాఖ్యానించింది. బీజేపీ దాఖలు చేసిన పిటిషన్‌ను పెండింగ్‌లో ఉంచుతున్నట్లు హైకోర్టు ప్రకటించింది. పిటిషనర్ వద్ద ఏమైనా అదనపు పత్రాలుంటే హైకోర్టు ఎదుట దాఖలు చేసుకునే స్వేచ్ఛను ఇస్తున్నట్లు తెలిపింది. నిందితులు దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు విచారణను ఈ నెల 18కి వాయిదావేసింది.

తుపాకి మిస్ ఫైర్.. కానిస్టేబుల్ మృతి

రజినీకుమార్(ఫైల్)

ఆసిఫాబాద్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఎల్ఆర్ తుపాకీ మిస్ ఫైర్ కావటంతో టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్ రజినీకుమార్ (29) మృతి చెందాడు. సెంట్రీ విధులకు హాజరైన రజినీకుమార్‌కి మంగళవారం ఉదయం ఐదు గంటలకు డ్యూటీ ముగిసింది. ఇదే సమయంలో ఆయన ఉన్న గది నుంచి తుపాకీ పేలిన శబ్దం వినిపించింది. ఆ వెంటనే ఇతర పోలీసులు వెళ్లి చూడగా, రక్తపు మడుగులో కానిస్టేబుల్ కనిపించాడు. పొరపాటున తుపాకీ పేలడంతో ఈ సంఘటన జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఓ బుల్లెట్ రజనీకుమార్ దవడ నుంచి నుదిటి భాగం గుండా దూసుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్ తరలించారు. వైద్యులు సూచనతో అక్కడి నుంచి కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం 10.45 గంటలకు మృతి చెందాడు. ఎస్పీ సురేష్‌కుమార్, కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్‌లు ఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రజినీకుమార్ స్వస్థలం బెల్లంపల్లిలోని భట్వాన్‌పల్లి గ్రామం. ఆయనకు ఇంకా వివాహం కాలేదు. అతడికి తల్లిదండ్రులతో పాటు సోదరి ఉన్నారు. 2021 జూలైలో టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరాడు. 2022 మే 5 నుంచి కౌటాలలో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, పదిహేను రోజుల క్రితం విడుదలైన సివిల్ కానిస్టేబుల్, ఎస్సై పరీక్షల్లో రజినీకుమార్ అర్హత సాధించారు.

ప్రమాదంలో దెబ్బతిన్న కారును పరిశీలిస్తున్న పోలీసులు

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు
వరంగల్‌లో ముగ్గురి మృతి

» **ఆరుగురికి గాయాలు.. బాధితులంతా ఒకే ఫ్యామిలీ**

» **ఏపీలో స్వగ్రామానికి వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం**

వర్ధన్నపేట, నవంబరు 8: వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ శివారులోని డీసీ తండాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మూలమలుపులో ఆగి ఉన్న ఓ లారీని కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు చనిపోయారు. ఆరుగురు గాయపడ్డారు. బాధితులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. ఇల్లూరి కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి అన్నదమ్ములు. ఏపీలోని ప్రకాశం జిల్లా శంకరపురం వారి స్వగ్రామం కాగా, వారు వరంగల్ నగరంలోని పెరుకవాడలో స్థిరపడ్డారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం కుటుంబాలతో సహా స్వగ్రామం వెళ్లారు. పూజల అనంతరం సోమవారం రాత్రి కృష్ణారెడ్డి కారులో తిరుగు ప్రయాణమయ్యారు. కారులో కృష్ణారెడ్డి, అతని భార్య వరలక్ష్మి, కుమారుడు వెంకటసాయి, చిన్న కూతురు హేమలతతో పాటు, రవీందర్ రెడ్డి, అతని భార్య లక్ష్మీదేవి, కుమారులు శ్రీకుమార్, విజ్ఞాన్ ఉన్నారు. హనుమకొండకు డ్రైవర్ రమేశ్ వాహనాన్ని నడిపాడు. కారు మంగళవారం తెల్లవారుజామున డీసీ తండా చేరుకుంది. అప్పటికే.. సూర్యాపేట నుంచి మంచిర్యాలకు వెళ్తున్న బొగ్గు లారీని డ్రైవర్ రోడ్డు పక్కనే నిలిపివేశాడు. చీకటి, మూలమలుపు కారణంగా కారు డ్రైవర్ లారీని గమనించలేదు. చివరి క్షణంలో లారీ ఉన్నట్లు గుర్తించి రెప్పపాటులో బ్రేక్ వేసినప్పటికీ కారు ముందు భాగం లారీని బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో కృష్ణారెడ్డి దంపతులు, వారి కుమారుడు వెంకటసాయి అక్కడికక్కడే చనిపోయారు. మిగతా వారికి గాయాలయ్యాయి.

అప్పుల బాధతో మహిళా రైతు ఆత్మహత్య

మావల, నవంబరు 8 : ఆదిలాబాద్ జిల్లా మావల మండలం చంచల్‌ధరిలో మహిళా రైతు రాథోడ్ లక్ష్మీబాయి (55) ఆత్మహత్య చేసుకుంది. ఎకరంలో పత్తి పంట సాగు చేసిన లక్ష్మీబాయి పెట్టుబడి కోసం రూ.3లక్షల అప్పు చేసింది. భారీ వర్షాలతో పంట పూర్తిగా దెబ్బతినటంతో పాటు, అప్పులు ఇచ్చినవారు తీర్చాలని ఒత్తిడి చేయడంతో మంగళవారం పురుగుల మందు తాగింది.

ఓ వైద్యుడి న్యాయ పోరాటం

కొవిడ్ రెండో వేవ్‌లో ఆస్పత్రిలో చేరిన రోగి.. కోలుకొని వేరే ఆస్పత్రికి.. చికిత్స పొందుతూ అక్కడ మృతి

» **మొదటి ఆస్పత్రి వైద్యుడిపై ఫిర్యాదు**

» **పోలీసు కేసు.. 7 రోజులు జైల్లో డాక్టర్**

» **బెయిల్ మీద వచ్చాక వైద్యుడి ప్రైవేటు ఫిర్యాదు**

» **సీసీ కెమెరాల పరిశీలనలో బయటపడిన వాస్తవాలు**

ఖమ్మం, నవంబరు8(ఆంధ్రజ్యోతి): నకిలీ రెమ్‌డెసివిర్ ఇంజక్షన్ ఇవ్వడంతో తన తండ్రి చనిపోయాడంటూ ఖమ్మంలోని ప్రైవేటు ఆస్పత్రి వైద్యుడిపై యువకుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ క్రమంలో పోలీసులు ఆస్పత్రి వైద్యుడు, ఇద్దరు సిబ్బందిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. రిమాండ్ ఖైదీగా వైద్యుడు వారం రోజులు జైల్లో ఉన్నారు. అయితే, ఇందులో అసలు కథ తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ వివరాలను వైద్యుడు మంగళవారం ఖమ్మంలో వెల్లడించారు. ఆయన చెప్పినదాని ప్రకారం.. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన భద్రయ్య 2021 ఏప్రిల్ చివరి వారంలో కరోనా బారిపడ్డాడు. అతడిని కుమారుడు సందీప్, బావమరిది కల్యాణ్ ఖమ్మంలోని డాక్టర్ జి. శ్యాంకుమార్‌కు చెందిన బాలాజీ చెస్ట్ అండ్ డయాబెటిక్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే భద్రయ్య మరో క్లినిక్‌లో చికిత్స పొందాడు. డాక్టర్ శ్యాంకుమార్.. క్లిష్టమైన కేసుగా పేర్కొంటూ చేర్పించుకున్నారు. రెమ్‌డెసివిర్ ఇంజక్షన్ కావాలని.. బయటనుంచి తెచ్చుకోవాలని సూచించారు. సందీప్, కల్యాణ్ అప్పుడే మార్కెట్‌లోకి వచ్చిన ఇంజక్షన్ (పౌడర్ బేస్ట్) తీసుకురాగా వారి సమక్షంలోనే వైద్యుడు రోగికి ఇచ్చారు. భద్రయ్య కోలుకుంటుండగా వెంటిలేటర్ పెట్టాలని సందీప్, కల్యాణ్ ఒత్తిడి తెచ్చారు. రోగిని పరిశీలించిన వైద్యుడు వెంటిలేటర్ వద్దని చెప్పారు. దీంతో ఆస్పత్రి

కెమెరా ఫుటేజీలో.. రోగి భద్రయ్య బయటకు వెళ్తున్నట్లుగా ఉన్న దృశ్యం

సిబ్బంది మధ్యాహ్న భోజనానికి వెళ్లిన సమయంలో భద్రయ్యను, కేస్ షీట్‌ను తీసుకుని బిల్లు చెల్లించకుండా వెళ్లిపోయారు. మరో ఆస్పత్రిలో వారం అనంతరం భద్రయ్య మృతి చెందాడు. 2 వారాల తర్వాత నకిలీ రెమ్‌డెసివిర్ ఇంజక్షన్ కారణంగానే భద్రయ్య చనిపోయాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వైద్యుడు శ్యాంకుమార్, ఇద్దరు సిబ్బందిని అరెస్టు చేశారు.

ఆస్పత్రిలో దొరకని కేస్‌షీట్

భద్రయ్యకు చేసిన చికిత్సపై పునఃపరిశీలనకు వైద్యుడు శ్యాంకుమార్ ఆస్పత్రిలో కేస్ షీట్‌ను వెదికినా దొరకలేదు. దీంతో సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు. అందులో భద్రయ్య ఆస్పత్రి బెడ్ దిగి నడుచుకుంటూ వెళ్లినట్లు స్పష్టమైంది. దీనిపై డాక్టర్ శ్యామ్‌కుమార్ టౌ టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. దీంతో ఆయన కోర్టులో కేసు వేశారు. సీసీ ఫుటేజీలను సమర్పించారు. పరిశీలించిన న్యాయస్థానం సందీప్, కల్యాణ్‌పై కేసు నమోదుకు ఆదేశాలిచ్చింది. పోలీసులు పునర్విచారణ జరిపి సందీప్, కల్యాణ్‌ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశ పెట్టారు. కాగా, ఖమ్మం కలెక్టర్.. వైద్యుల కమిటీతో విచారణ జరిపించగా నకిలీ రెమ్‌డెసివిర్ ఆరోపణల్లో వాస్తవం లేదని తేలినట్లు సమాచారం.

విద్య వ్యాపారం కాదు

» **ఫీజులు ఎప్పుడూ అందుబాటులోనే ఉండాలి**

» **మెడికల్ కాలేజీల ఫీజుల పెంపుపై సుప్రీంకోర్టు**

» **ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించిన ధర్మాసనం**

న్యూఢిల్లీ, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): లాభాలు ఆర్జించడానికి విద్య వ్యాపారం కాదని, ఫీజులు ఎప్పుడూ అందుబాటులోనే ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎంబీబీఎస్ విద్యార్థుల వార్షిక ఫీజును రూ.24 లక్షలకు పెంచుతూ 2017లో రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవోను హైకోర్టు కొట్టివేయడాన్ని అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ నారాయణ మెడికల్ కాలేజీ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తులు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సుధాన్షు ధూలియాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం తీర్పు ఇచ్చింది. "గతంలో ఉన్న ఫీజు కంటే ఏడురెట్లు పెంచి రూ.24లక్షలుగా ఖరారు చేయడం సమర్థనీయం కానే కాదు. లాభాలు గడించడానికి విద్య అనేది వ్యాపారం కాదు. ట్యూషన్ ఫీజు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి" అని వ్యాఖ్యానించింది. పెంచిన మొత్తం చెల్లించిన విద్యార్థులకు ఫీజును తిరిగి వెనక్కి ఇవ్వాలని హైకోర్టు తీర్పులో పేర్కొనడం సబబేనని, చట్టవిరుద్ధమైన జీవో ద్వారా తీసుకున్న ఫీజును కాలేజీ యాజమాన్యాలు అలాగే ఉంచుకోవడాన్ని అనుమతించబోమని పేర్కొంది. విద్యాసంస్థ ఉన్న ప్రదేశం, వృత్తి విద్యా కోర్సు స్వరూపం, మౌలిక సదుపాయాలు, నిర్వహణ- పరిపాలన ఖర్చు, విద్యాసంస్థ అభివృద్ధి తదితర ప్రామాణికాల ఆధారంగా ప్రవేశాలు, రుసుము నియంత్రణ కమిటీ (ఏఎఫ్ఆర్‌సీ) ఫీజులను ఖరారు చేయాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. కాగా, ఈ కేసులో జాతీయ న్యాయసేవల సంస్థ, సుప్రీంకోర్టు మీడియేషన్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం, పిటిషనర్ చెరో రూ.2.5లక్షలు చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది.

అత్యంత కాలుష్య నగరాల్లో విశాఖ, హైదరాబాద్

» **బిహార్‌లోని కతిహార్ నగరానికి అగ్రస్థానం**

న్యూఢిల్లీ, నవంబరు 8: దేశంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో విశాఖపట్నం, హైదరాబాద్ చోటు దక్కించుకున్నాయి. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) మంగళవారం విడుదల చేసిన అత్యంత కాలుష్య నగరాల జాబితాలో బిహార్‌లోని కతిహార్ అగ్రస్థానంలో నిలిచింది. కతిహార్ నగరంలో గాలి నాణ్యత (ఏక్యూఐ) 360 పాయింట్లకు పడిపోయిందని సీపీసీబీ తన నివేదికలో పేర్కొంది. ఢిల్లీ (354 పాయింట్లు), నోయిడా (328), ఘజియాబాద్ (304) నగరాలు ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. వీటితోపాటు బిహార్‌లోని బెగుసరాయ్, హరియాణాలోని బల్లాబ్‌గఢ్, ఫరిదాబాద్, కైతాల్, గురుగ్రామ్, మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లను కూడా కాలుష్య నగరాలుగా సీపీసీబీ నిర్ధారించింది. అలాగే తెలుగు రాష్ట్రాల్లో విశాఖపట్టణం (202 పాయింట్లు)లో గాలి నాణ్యత తక్కువగా ఉన్నట్లు నివేదిక పేర్కొంది. అనంతపురం (145), హైదరాబాద్ (100), తిరుపతి (95), ఏలూరు (61) కూడా ఈ జాబితాలో ఉన్నాయి. పంజాబ్, హరియాణాల్లో పంట పొలాల వ్యర్థాలను తగులబెట్టడం, వాహనాల నుంచి విడుదలయ్యే కర్బన ఉద్గారాల కారణంగా దేశ రాజధాని ప్రాంతంలో కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతోందని సీపీసీబీ పేర్కొంది. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ యంత్రాంగాలుచర్యలు చేపడుతున్నప్పటికీ, దేశంలో పలు నగరాల్లో గాలి నాణ్యత పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది.